## నేడు కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆ పార్టీ నాయకులు, శ్రేణు లు పలు సామాజిక సేవా కార్యక్రమా లు నిర్వహించనున్నారు. సోమవారం యూసుఫ్‌గూడ అంబేద్కర్ కూడలిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కేక్ కట్ చేసి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను ప్రారంభించనున్నారు.







# ఆరోగ్య కేంద్రానికి ఆదరణ కరువు..!

### శ్రీరామ్‌నగర్ సీహెచ్‌సీలో గైనకాలజీ డాక్టర్ల కొరత.. భారీగా తగ్గిన ప్రసవాలు..



శ్రీరామ్ నగర్ సామాజిక ఆరోగ్య కేంద్రం

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 16: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పేద మహిళలకు పెద్ద దిక్కు గావున్న శ్రీరామ్ నగర్ ప్రసూతి దవాఖాన (సీహెచ్‌సీ) పూర్వ వైభవం కోల్పోయింది. ద వాఖానలో సరిపడ గైనకాలజీ డాక్టర్లు లేకపోవడంతో గర్భిణులు ప్రసవ సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభు త్వ హయాంలో గర్భిణులకు ఇచ్చిన కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్ వంటి ప్రోత్సాహకాలు ఇప్పుడు లేకపోవడంతో భారీగా ప్రసవాలు తగ్గిపోయాయి. నియోజకవర్గంలోని బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్‌లతో పాటు యూ సుఫ్‌గూడ, ఎర్రగడ్డ, తదితర ప్రాంతాల్లోని గర్భిణులకు శ్రీరాంనగర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసూతి సేవలు అందుతాయి. వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఈ దవాఖానలో 30 పడకలు ఉన్నాయి. కాగా.. గతంలో నెలకు 100 నుంచి 120కు పైగా డెలివరీలు జరుగగా... ప్రస్తుతం 30 కంటే ఎక్కువ ప్రసవాలు జరగడం లేదు. గతంలో ఇక్కడ ముగ్గు రు గైనకాలజీ డాక్టర్లు ఉండగా.. ఇప్పుడు ఒక్కరు మాత్రమే ఉన్నారు. దీంతో సిజేరియన్ లేకుండా సాధారణ ప్రసవాలు జరిగే ఈ ప్రసూతి దవాఖానకు ఆదరణ కరువయ్యిం ది. గతంలో ఇక్కడ పెద్దఎత్తున ప్రసవాలు జరగడంతో ఈ దవాఖానను 100 పడకలకు విస్తరించాలని నాటి ప్రభుత్వం యోచించింది. నేడు డాక్టర్లు సరిగ్గా లేకపోవడంతో గర్భిణు లు ప్రసూతి సేవల కోసం యాచించాల్సినపరిస్థితి నెలకొంది. ఇకనైనా ఉన్నతాధికారులు శ్రీరాం నగర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి పూర్వ వైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

#### అత్యవసర వాహనాలు కరువు..

శ్రీరాంనగర్ సీహెచ్‌సీలో గర్భిణులను తరలించేందుకు ప్రస్తుతం వాహన సౌకర్యం కూడా లేదు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ విరాళంగా ఇచ్చిన అంబులెన్స్ గత 3 నెలలుగా మూలకు పడింది. గత 7 సంవత్సరాలుగా సేవలందించిన ఈ అంబులెన్స్‌కు స్వల్ప మరమ్మతులు చేయించకపోవడంతో అత్యవసర సేవలకు వాహనం లేకుండా పో యింది. హై రిస్క్ గర్భిణులకు తప్పనిసరిగా సిజేరియన్ చేయాల్సిన కేసులను అంబులెన్స్‌లో అప్పటికప్పుడు నీలోఫర్ దవాఖానకు తరలిస్తారు. అయితే ఇటీవల 108 సేవలు కూ డా అందుబాటులో లేకుండాపోవడంతో సరి గ్గా ప్రసవ సమయంలో తరలించే అత్యవసర వాహనం లేక తీవ్ర అవస్థలు పడుతున్నా రు. ఇకనైనా వైద్య విధాన పరిషత్ అధికారులు దవాఖానకు పూర్వ వైభవం కల్పించి మెరుగై న ప్రసూతి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### జాడ లేని కు.ని. శిబిరాలు

కుటుంబ నియంత్రణపై వైద్యశాఖ అధికారుల పర్యవేక్ష ణ కొరవడడంతో జనన వృద్ధి రేటు భారీగా పెరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వ హయాంలో 3 నెలలకు ఒకసారి కు.ని శిబిరాలు నిర్వహించేవారు. అన్ని ప్రసూతి దవాఖానల్లో ఆ ధునిక పద్ధతిలో డబుల్ పంక్చర్ ల్యాప్రోస్కోపి ఆపరేషన్లు నిర్వహించేవారు. అయితే ఇటీవల కు.ని. శిబిరాల జాడే లే కుండాపోయింది. ఇటీవల నగరంలో ప్రసవాల కోసం ప్ర సూతి దవాఖానలకు వస్తున్నారు. అయితే వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గత కొంత కాలంగా ప్రసూతి కేంద్రాల్లో కు.ని శిబిరాల నిర్వహణ కానీ.. కుటుంబ నియత్రణ ఆపరేషన్లు కానీ చేయడం లేదు. నగరానికి ఇతర రాష్ట్రాల నుంచి పనులు చేసుకునేందుకు వచ్చే మహిళలకు అవగాహన కల్పించి కు టుంబ నియం త్రణ ఆపరేషన్లు చేసేవారు కరువయ్యారు.

### సన్మానం..

బండ్లగూడ, ఫిబ్రవరి 16: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా నియమితులైన సీహెచ్ విద్యాసాగర్‌ను ఆదివారం ఆర్‌వీ సోమావృత్ విల్లాస్ అసోసియేషన్ సభ్యులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రెడ్డి, హరీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బ ందికి ఉచిత వైద్య శిబిరం



ఒత్తిడిలో నిత్యం విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది కోసం శ్రీకర హాస్పిటల్, మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సైఫాబాద్ ఏసీపీ సంజయ్ కుమార్, సీఐ రాజశేఖర్, డీఐ సైదులుతో కలిసి ప్రారంభించారు. పోలీస్ సిబ్బందికి వివిధ పరీక్షలు నిర్వహించి వైద్య సూచనలు అందించారు.
– ఖైరతాబాద్, ఫిబ్రవరి 16




## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు




బండ్లగూడ, ఫిబ్రవరి 16 : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేష న్ పరిధిలోని కిస్మత్పూర్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీకృష్ణదేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను రెండ వ రోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయం ఆవరణలో నిర్వహించిన యజ్ఞంలో పాల్గొన్న దంపతులచేత పాలాభిషేకం, పూలా భిషేకం, విగ్రహ మూర్తులకు పండ్లు, పూలు సమర్పించారు. శ్రీ హంపి పీఠాధిపతులు శ్రీ జగద్గురు శంకరాచార్యులు, శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ, శ్రీ హంపి నిరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానం హంపి బృందంచే కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులందరికీ అన్నదాన ప్రసాదం అందించారు .ఈ కార్యక్రమంలో గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, మహిళలు , యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీకృష్ణ దేవాలయం, శ్రీరామ దేవాలయం, శివాలయాలు, నవగ్రహాలు, ఆంజనేయ మంటపంలో సోమవారం విగ్రహమూర్తులను ఆయా మండపాలలో ప్రతిష్ఠిస్తారు.

## ఇండియన్ ఐకాన్ రికార్డ్స్ ప్రదానోత్సవం

అమీర్ పేట్, ఫిబ్రవరి 16: ప్రముఖ సాంస్కృతిక, సామాజిక చైతన్య సంస్థ విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ప్రదానోత్సవం ఆదివారం బేగంపేట టూరిజమ్ ప్లాజాలో జరిగింది. సామాజిక, కళారంగాల్లో తమవైన సేవలు అందిస్తున్న ఎందరో నేటికీ ఎటువంటి గుర్తింపు నోచుకోకుండా ఉండిపోతున్నారని, అటువంటి వారిని గుర్తించి అవార్డులు అందించి ప్రోత్సహిస్తున్నది. అవార్డులు అందుకున్న వారిలో ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ బీవీఏ రంగారెడ్డి, ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ సురేంద్రబాబు, డాక్టర్ నందకిశోర్, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ కిశోర్ కుమార్, డాక్డర్ రంగయ్య, సామాజిక సేవా విభాగంలో విజయ లక్ష్మి, పవర్ లిఫ్టర్ ప్రదీప్ కుమార్, విద్యారంగం రవి చక్కా, జానపద గాయకుడు (బలగం సినిమా) నక్కా శ్రీకాంత్ ఉన్నారు.

## నిబంధనలు పట్టని డ్రైవింగ్ స్కూల్స్..!




శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 16: శంషాబాద్ పరిధిలో కొందరు డ్రైవింగ్ స్కూల్స్ నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. ఆర్టీఏ అధికారుల అనుమతిలేకుండానే శిక్షణ ఇస్తున్నారు. కనీసం నిబంధనలు కూడా పాటించడం లేదు. వారు వినియోగిస్తున్న వాహనాలను ఆర్టీఏ అధికారులు తనిఖీలు కూడా చేయడం లేదు. దీంతో వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రవాణాశాఖ నుంచి ఒక వాహనానికి అనుమతి తీసుకుని.. అదే వాహనం పర్మిషన్ మీద పదుల సంఖ్యలో వాహనాలు నడుపున్నారు. శిక్షణ కేంద్రాల నిర్వాహకులు మొదట పది రోజులపాటు సిమ్లేటర్‌పై నేర్పించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలి... ఇలా కా కుండా నేరుగా కారు ఎక్కించుకుని తక్కువ సమయంలో ఎక్కువ మందికి శిక్షణ ఇస్తున్నారు. కరోనా తర్వాత ప్రైవేట్ వాహనాల వినియో గం అధికమైంది. కార్ల అమ్మకాలు అధికం గా పెరగడంతో ఆడ, మగ తేడా లేకుండా డ్రైవింగ్ నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నా రు. ఈ ఇష్టాన్ని ఆసరాగా చేసుకుని శిక్షణ కేం ద్రాల నిర్వాహకులు ఇష్టానుసారంగా ఫీజులు తీసుకుంటూ.. పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వకుండానే, రోడ్డు భద్రత సూచికలపై అవగాహన కల్పించకుండానే లైసెన్సులు ఇప్పిస్తున్నారు. ఈ కారణంగా రోడ్డుపై ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యం లో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ ఉండాల్సిన అవసరం ఉంది. అనుమతి లేని డ్రైవింగ్ స్కూల్లో శిక్షణ ఇస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కాగా.. అనుమతిలేని డ్రైవింగ్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేస్తే మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడినట్లు బాధితులు తెలిపారు.

## కాలం చెల్లిన సోడా విక్రయం

### ప్రశ్నించిన వినియోగదారుడిపై దాడికి యత్నం



వినియోగదారుడికి ఇచ్చిన కాలం చెల్లిన సోడా ఇదే ..

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 16 : కాలం చెల్లిన సోడాలు అమ్ముతుండగా .. ఇదేంటని ప్రశ్నించిన వినియోగదారుడిపై దాడికి యత్నించారు. ఈ సంఘటన ఆదివారం శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌తండా గ్రామ పరిధిలో జరిగింది. వినియోగదారుడు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దషాపూర్‌తండా పరిధిలోని రోడ్డు చౌరస్తా వద్ద ఉన్న దుకాణానికి ఆదివారం ఓ వ్యక్తి వెళ్లి సోడా కావాలని కోరగా..కాలం చెల్లిన సోడా అందించాడు. దాన్ని చూడకుండా సదరు వ్యక్తి తాగేశాడు. ఆ తర్వాత సీసాపై ఉన్న తేదీ చూడగా ఈ నెల 4 వరకు మాత్రమే ఉంది. ఇదేమిటని హోటల్ నిర్వాహకుడిని ప్రశ్నిస్తే ఇలాగే ఉంటాయి... నువ్వు ముందు డబ్బులు చెల్లించు.. లేకపోతే ఇక్కడి నుంచి ఎలా వెళ్తావో చూస్తానని బెదిరించాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. బాధితుడు విషయాన్ని మీడియాకు తెలియజేయగా.. అక్కడికి వెళ్లిన మీడియా ప్రతినిధులపై సైతం నా వద్ద ఇలాగే ఉంటాయి... ఇది ఒక్కటే కాదు ..నా దగ్గర చాలా ఉన్నాయి... మీ ఇష్టం ఉంటే తాగండి.. లేకపోతే మీ ఇష్టం అంటూ బెదిరింపులకు దిగాడు..దీంతో బాధితుడు దుకాణ నిర్వాహకుడిపై వినియోగదారుల కోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు.

### చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

బొల్లారం, ఫిబ్రవరి 16: కల్లుతాగిన మైకంలో లాల్ బజార్ పెర్మల్ హట్స్ బస్తీకి చెందిన సులోచన (60) శనివారం ఒంటి పై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన సులోచనను తిరుమలగిరి ఎస్సై సంధ్య చి గాంధీ అస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయిందని వైద్యులు ధ్రువీకరించారు.

# గిరిజన హాస్టళ్లలో వసతులు కరువు..

### తెలంగాణ స్టూడెంట్ సామాజిక ఆర్గనైజేషన్ అధ్యక్షుడు లక్ష్మీనివాస్




రాజేంద్రనగర్‌లోని గిరిజన బాలుర హాస్టల్‌లో విద్యార్థులతో తెలంగాణ స్టూడెంట్ సామాజిక ఆర్గనైజేషన్ అధ్యక్షుడు లక్ష్మీనివాస్

బండ్లగూడ, ఫిబ్రవరి 16 : తెలంగాణ రాష్ట్రంలో గిరిజన హాస్టళ్లను ప్రభు త్వం గాలికి వదిలేసిందని తెలంగాణ స్టూడెంట్ సామాజిక ఆర్గనైజేషన్ అధ్యక్షుడు లక్ష్మీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన రాజేంద్రనగర్‌లోని గిరిజన బాలుర హాస్టల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమకు నాణ్యమైన భోజనం అందడం లేదని వివరించారు, వసతులు కూడా అంతంత మాత్రంగానే ఉ న్నట్లు వివరించా రు. అనంతరం లక్ష్మీనివాస్ మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాస్ట ల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందకపోవడంతో త్రీవ అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు. తద్వారా విద్యార్థు లు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చర్య లు తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి.. విద్యాబుద్ధులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ నాయకులు రఘు ముదిరాజ్ సుధాకర్, సం పత్, తదితరులు పాల్గొన్నారు

## అలరించిన కూచిపూడి ప్రదర్శన



కొండాపూర్ : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో కూచిపూడి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శ్రీయ వర్మ మండూక శబ్దం, మరకత మణిమయను ప్రదర్శించి మెప్పించగ, లలిత ధనలక్ష్మి గొల్లపల్లి శిష్య బృందం వినాయక కౌతం, బ్రహ్మాంజలి, జతిస్వరం, మూషిక వాహన, శ్రీ శారదాంబ , చేరి యశోదకు, స్వరజతి, గరుడ గమన, లలిత హారతి నృత్య రూపంలో ఐశ్వర్య, నిత్య, తన్మయి, భవ్య, తేజశ్రీ, హిమ వర్షిణి, సంరిత, దీక్షిత, మానస అనన్య ప్రదర్శన తీరు ఆకట్టుకున్నాయి. అన్నమాచార్యా గవర్నమెంట్ మ్యూజిక్ అండ్ డాన్స్ కాలేజీ లెక్చరర్ కాంతారావు విచ్చేసి కళాకారులను అభినందించారు.

## ఉన్నత లక్ష్యంతో భవిష్యత్‌కు బాటలువేసుకోవాలి



హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

హిమాయత్ నగర్, ఫిబ్రవరి16: పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మెలూహా పాఠశాల అకాడమీ డైరెక్టర్ అంజలి, ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ చీఫ్ పాట్రన్ మణికొండ వేదకుమార్, డైరెక్టర్ మణికొండ ప్రార్థన సూచించారు. ఆదివారం హిమాయత్ నగర్ లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఆవరణలో వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..బాల్యం నుంచే విద్య, క్రీడలు, సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలన్నారు. విద్యార్థులు గమ్యం చేరే సమ యంలో ఎన్నో ఒడిదుడుకులు, సమస్యలు వచ్చినా వాటిని అధిగమించి ఆత్మ విశ్వాసంతో అనుకున్న గమ్యాన్ని చేరుకుని తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని సూచించారు. చిన్నారులు చేసిన జానపద నృత్యాలు, శాస్త్రీయ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, ప్రిన్సిపాల్స్ ఫాతిమా, రేఖారావు, ఉపాధ్యాయురాలు రాజశ్రీ, జయ లక్ష్మి, ప్రాజెక్ట్ ఆఫీసర్ మైఖేల్ అశీష్, తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం




ఖైరతాబాద్, ఫిబ్రవరి 16 : ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్, బడా గణేశ్ లేన్‌లో నిర్మించిన బాక్స్ డ్రైన్ మూతను నిర్లక్ష్యంగా జీహెచ్ఎంసీ సిబ్బంది తెరిచి ఉంచారు. భారీ వర్షాలు పడినప్పుడు వరద నీరు నిలువ ఉండకుండా వెసులుబాటుగా జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం ఈ బాక్స్ డ్రైన్ నిర్మించారు. లక్షలాది రూపాయలు వెచ్చించి కట్టిన ఈ బాక్స్ డ్రైన్‌లో సుమారు 20 నుంచి 30 అడుగులకు పైగా లోతు ఉంటుంది. నిర్లక్ష్యంగా తెరిచి ఉంచడం వల్ల అందులో జంతువులతో పాటు ప్రమాదవశాత్తు మనుషులు పడితే గుర్తించడం కూడా కష్టమే. తక్షణమే బాక్స్ డ్రైన్ మూతను మూసివేయాలని స్థానికులు కోరుతున్నారు.

### రోడ్డు ప్రమాదం..

బండ్లగూడ, ఫిబ్రవరి 16: పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వేపై ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెహదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు వస్తున్న ఓ షిఫ్ట్ కారు అతివేగంతో అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకు ని దర్యాప్తు చేపడుతున్నారు.

### బెల్టులు ప్రదానం

అమీర్‌పేట్ ఫిబ్రవరి 16: సనత్ నగర్ జెక్ కాలనీ గాంధీ పార్కులో ఈగల్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న చిన్నారులకు ఆదివారం కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ జరిగింది. చిన్నారుల సామర్థ్యాన్ని తైక్వాండో జాతీయ రెఫరీ, బ్లాక్ బెల్ట్ 5వ డాన్ ఎ.కిషోర్‌కుమార్ (మాస్టర్) పరిశీలించి బెల్టులు ప్రదానం చేశారు. ఆదివారం కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డీఆర్ఎస్ చందు టెస్ట్‌ను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఫెడరేషన్ సలహాదారు అనంతరెడ్డి , వెంకట్ సోమ, తదితరులు పాల్గొన్నారు.